

దేవదాయ ధర్మదాయశాఖ, ఆంధ్రప్రదేశ్.

# భక్తులకు విజ్ఞప్తి

కోవిడ్ - 19 (కరోనా) వ్యాప్తి నిరోధించు చర్యలలో భాగముగా తూ॥గో॥జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామంలో వేంచేసియున్న

## శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానం లో

## భక్తులను దర్శనములకు

## ఈ దిగువ నియమ నిబంధనలకు లోబడి అనుమతించబడును.

| | |
|---|---|
| 01. | దర్శనమునకు వచ్చే ప్రతి భక్తుడు ముఖమునకు మాస్కు తప్పనిసరిగా ధరించవలెను. మాస్కు ధరించని భక్తులకు దర్శనం అనుమతించబడదు. |
| 02. | భక్తులు విధిగా 6 అడుగుల భౌతిక దూరం పాటిస్తూ ఆలయ పరిసరములలో సూచించబడిన గుర్తులలో మాత్రమే ఉంటూ దర్శనము చేసుకొనవలెను. |
| 03. | భక్తులు క్యూలైన్లలో ప్రవేశించే ముందు నీటితో కాళ్ళు, చేతులు శుభ్రపరచుకొని థర్మల్ గన్‌తో స్కీనింగ్ చేయించుకొని, శానిటైజర్‌తో శుభ్రపరచుకొని అనంతరం క్యూలైన్లలో ప్రవేశించవలెను. |
| 04. | తాత్కాలికముగా అంతరాలయ దర్శనం నిషేదించబడినది. ఉచిత దర్శనం మాత్రమే కల్పించబడును. |
| 05. | తీర్థం, శఠారి, ప్రసాదము మరియు అన్నప్రసాదం తాత్కాలికముగా నిలుపుదల చేయబడమైనది. |
| 06. | దర్శనం అనంతరం దేవాలయ ప్రాంగణంలో కూర్చొనుట, గుంపులుగా ఉండుట చేయరాదు. నేరుగా బయటకు సూచించిన మార్గములో వెళ్ళవలెను. |
| 07. | భక్తులు విరాళములు, కానుకలు చెల్లించదలచిన నేరుగా హుండీలు ద్వారా సమర్పించవలెను. |
| 08. | భక్తులు ఆలయ క్యూలైన్లను గాని, ధ్వజ స్థంభం, ఆలయ పరిసరములలో ఏ వస్తువునూ తాకరాదు. |
| 09. | 10 సం॥ల నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు వారికి మాత్రమే ప్రవేశం. ప్రతి ఒక్కరూ పేరు నమోదు, ఆధార్‌తో సరిచూచిన తరువాత మాత్రమే ప్రవేశం. రెడ్ మరియు కంటెయిన్మెంట్ ప్రాంతాల నుండి వచ్చిన వారికి ప్రవేశం లేదు. |
| 10. | దర్శన సమయములు ప్రతి రోజు ఉ॥ 6 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు మ॥ 3 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మాత్రమే. |
| 11. | జ్వరం, దగ్గు, జలుబు తదితర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు దర్శనమునకు అనుమతించబడరు. |
| 12. | తుమ్ములు, దగ్గు వచ్చిన యెడల ముఖమునకు టిష్యూ పేపర్‌గాని, రుమాలు గాని అడ్డుపెట్టుకొవలెను. బహిరంగ ప్రదేశంలో ఉమ్ములు వేయుట నిషేదం. |
| 13. | దయచేసి ఆలయ పరిసరములను పరిశుభ్రముగా ఉంచవలెను. |
| 14. | ప్రతి ఒక్కరు ఆరోగ్య సేతు మొబైల్ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొనవలసినదిగా మనవి. |


**శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవస్థానం**

అయినవిల్లి గ్రామం మరియు మండలం - 533 211. తూ॥గో॥ జిల్లా. (ఆం.ప్ర).

ఫోన్: 08856 225 812. సెల్ : 9490 225 812


- కార్యనిర్వాహణాధికారి,

అర్చకులు మరియు ఆలయ సిబ్బంది.